

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు



# అనతికాలంలోనే నేటి ఫోకస్‌న్యూస్ దినపత్రిక

# ప్రజల మన్ననలు చూరగొంది..

## ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

- పత్రికలు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేయాలి
- ప్రతిక్షణం ప్రజాపక్షమై పయనించినప్పుడే మీడియాను ప్రజలు విశ్వసిస్తారు
- నేటి ఫోకస్ న్యూస్ దినపత్రికను ఆవిష్కరించిన రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్ బ్యూరో) -ఆగస్టు 10:

తెలుగు డిజిటల్ దినపత్రిక అనతికాలంలోనే ప్రజల మన్నలను చూరగొందని రెవిన్యూ గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రధమ వార్షికోత్సవం సందర్భంగా పత్రికను మిగతా 2లో..





# కదిలిన యంత్రాంగం

- 'ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన భూ బకాసురులు' అనే కథనానికి స్పందన
- ఫోకస్ న్యూస్ ఎఫెక్ట్‌తో కదిలొచ్చిన ప్రభుత్వ అధికారులు




నేటి ఫోకస్ న్యూస్ (స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి)-ఆగస్టు 10:

**అమీన్పూర్ బీరంగూడ కమాన్ ప్రాంతంలో** 993 గల సర్వే నంబర్ 5000 గజాల ప్రభుత్వ స్థలాన్ని తప్పుడు డాక్యుమెంట్లతో భూ బకాసురులు కబ్జా చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రావేందర్ మాట్లాడుతూ.. గతంలో స్థానిక ఎంఆర్‌ఓకు వినతి పత్రం అందజేసి పూర్తి వివరాలు తెలియజేసిన ఏం మాత్రం స్పందించలేదని, కలెక్టర్ ఆఫీస్ దగ్గర బిజెపి నాయకులు కలిసి పెద్ద ఎత్తున ధర్న నిర్వహించామన్నారు.కలెక్టర్ వెంటనే స్పందించి 983సర్వే చేసి, కమిటీ వేసి సర్వే రిపోర్ట్ పూర్తి చేసి రిపోర్టులను కలెక్టర్ వెంటనే ఏడికి పంపించారన్నారు. మళ్లీ ఆ రిపోర్టులను కలెక్టర్ నుండి ఎమ్మార్వోకు పంపించారు. ఎమ్మార్వో మిగతా 2లో..





# అనతికాలంలోనే నేటి ఫోకస్ న్యూస్ దినపత్రిక ప్రజల మన్ననలు చూరగొంది..

(మొదటిపేజీ తరువాయి..)

శనివారం హైదరాబాద్ మినిస్టర్ కోటర్స్ లో ప్రభుత్వ చీఫ్ విఫ్ రామచంద్రు నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకురాలు ఇందిరా శోభన్ చేతుల మీదుగా నేటి ఫోకస్ న్యూస్ దినపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామచంద్రనాయక్ మాట్లాడుతూ నేటి కంప్యూటర్ యుగంలో పోటీ ప్రపంచంలో మీడియా రంగం కొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో నేటి ఫోకస్ న్యూస్ తెలుగు దినపత్రిక ధారవాహికంగా వస్తు అనతి కాలంలోనే ప్రజల మన్నలను చూరగొనటం అభినందనీయమని ముఖ్యంగా ఈ ప్రతిక యజమాని, ఛీఫ్ ఎడిటర్ మంకాళి తరుణ్‌ను అభినందించారు. ఇదే ఒరవడితో రెట్టించిన ఉత్సహంతో పత్రిక మరంత ముందుకు సాగాలని ప్రజల సమస్యలను వెలికితీయాలని ఆకాంక్షించారు. నిష్పక్షపాతంగా వార్తలు అందిస్తు ప్రజలకు జవాబుదారితనంగా, ప్రభుత్వానికి వారి సమస్యలు తెలిపే విధంగా పనిచేయాలని కోరారు. ఈ ఆవష్కరణ కార్యక్రమంలో రాష్ట్రంలోని వివిధ మండలాలలో ఈ పత్రికలో పని చేసే విలేకరులు పాల్గొన్నారు.



# కదిలిన యంత్రాంగం..



(మొదటిపేజీ తరువాయి..)

కలెక్టర్ ఇచ్చిన రిపోర్టులను పట్టించుకోక ఆ ఫైల్ ను పక్కన పెట్టారన్నారు. ఎమ్మార్వో కార్యాలయం దగ్గర మళ్లీ పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ధర్నా చేయడంతో ఎమ్మార్వో స్పందించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా, బుధవారం నేటి ఫోకస్ న్యూస్ లో ప్రచురింపబడ్డ కథనానికి స్పందించి ఎమ్మార్వో, ఏ.డి, కలెక్టర్ మరియు ఇతర అధికారులు స్పందించి భూ కబ్జాదారులు ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ప్రహరీ గోడను శు క్రవారం జెసిబిల సహాయంతో గోడలను తొలగించారని బిజెపి కార్యవర్గ సభ్యులు అదెల్లి రావేందర్ అన్నారు. భూ కబ్జాదారులనుండి ప్రభుత్వ స్థలాన్ని కాపాడినందుకు కలెక్టర్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ సభ్యులను అభినందించారు. నేటి ఫోకస్ న్యూస్ కథనం ద్వారా ప్రభుత్వ అధికారులు స్పందించారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రావేందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్దెల్లి రవీందర్, చిన్న వీరేశం,బంటు,రమేష్, పెద్ద వీరేశం, గుట్టమీద పెంటయ్యా, రాజ మల్లేష్, కోకోల శ్రీనివాస్,బంటు శివ,నక్కల కిష్టయ్యా, బీరంగూడ గ్రామస్తులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటా..

- కార్యకర్తలకు అండగా ఉంటా పార్టీ మారే ప్రసక్తి లేదు..
- ఊపిరి ఉన్నంతవరకు ప్రజా సేవకై పాటుపడుతా..
- ప్రజా సమస్యలపై ప్రతిపక్షమై గళం ఎత్తాలి..

తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-ఆగస్టు 10:

పట్టణ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు అధ్యక్షతన శని వారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై మాట్లాడుతూ సాధ్యం కానీ హామీలతో గారడి చేసి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిందని అన్నారు 6 గ్యారంటీలతో ఒక ఫెయిల్యూర్ ప్రభుత్వంగా మిగిలిపోతుందని, ఈ మోసపూరిత హామీలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు ప్రతి గ్రామం నుండి ఒక బలమైన కార్యకర్తలను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త కలసికట్టుగా పనిచేసి పార్టీకి పూర్వ వైభవం తెచ్చేలా కష్టపడాల్సిన అవసరం ఉందని తెలిపారు. సోషల్ మీడియా లో నాపై వస్తున్నటువంటి పార్టీ మార్పుపై పుకార్లను మీరెవరు నమ్మవద్దని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి అన్ని విధాలు అండగా ఉంటా, గెలిపించుకుంటానని కష్టపడే ప్రతి కార్యకర్తని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాది అని అన్నారు. త్వరలోనే గ్రామ గ్రామాన రివ్యూ మీటింగ్ లు పెట్టి కష్టపడే ప్రతి కార్యకర్తకి తగిన గుర్తింపు ఇస్తూ పార్టీ బలోపేతానికి భవిష్యత్ ప్రణాళికలను రూపొందించుకుందాం అని అన్నారు. సోషల్ మీడియా పరంగా ప్రతి ఒక్కరూ ముందు ఉండాలి సోషల్ మీడియ ధ్వారా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి మోసపూరిత హామీలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్తూ ఉండాలి అని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ భారత రాష్ట్ర సమితి నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు అభిమానులు యువజన, సోషల్ మీడియా, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సమస్య మీది పరిష్కారం మాది: జగదేష్

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి( జహీరాబాద్)-ఆగస్టు 10:

జహీరాబాద్ మండలం రంజోల్‌లో మధుసూధన్ అద్వర్యంలో విద్యుత్ శాఖ జగదీష్ ప్రథమికంగా రైతులతో కలిసి పర్యటించారు. లో వోల్టేజ్, లూప్ లైన్ మిడిల్ పోల్ వంటి సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ అంతరాయంలో ఏలాంటి సమస్యలు తలేతకుండా చార్యలు తీసుకుంటున్నట్లు తాలిపారు. నెరుగ వీనియోగదారులా దగారికి వెల్లి సమస్యలు. అడిగి తెలుసుకున్నారు ఎలాంటి సమస్యలు ఉన్నా తాన దృష్టికి తీసుకురావాలి అని లేధా విద్యుత్ శాఖ సిబ్బందికి తెలియజేసేన సమస్యలు పరిష్కరిస్థమని తెలిపారు. అయనతోపాటు లైన్ మెన్ రాజేష్ విద్యుత్ సిబ్బంది. రైతులు గ్రామ పెదలు పాల్గొనారు.



# ఏడుపాయల్లో హుండీల చోరీ..

## భారీగా నగదు, కానుకలు మాయం...

మెదక్ ప్రతినిధి సిహెచ్ దయానంద రెడ్డి( నేటి ఫోకస్ న్యూస్ ) ఆగష్టు10:

మెదక్ జిల్లా పాపన్నపేట మండలం అయిన నాగ్సాన్ పల్లి గ్రామ శివారులో వెలసిన శ్రీ ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆలయంలో శుక్రవారం ఆలయంలో రెండు హుండీలను దొంగలు బీభత్సం సృష్టించారు. ఆలయ అధికారులు వివరాల ప్రకారం.. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ఆలయ హుండీలను ఇద్దరు దుండగులు కలిసి తీసుకెళ్లినట్లు సీసీ కెమెరా లో రికార్డ్ అయినట్లు తెలిపారు. ఇద్దరు దుండగులు గర్భగుడి ముందు ఉన్న రెండు హుండీలను పాత కళ్యాణ కట్ట, ముని పుట్టకు




వెళ్లేదారిలోనికి హుండీలను ఎత్తుకెళ్లి ధ్వంసం చేసి అందులో ఉన్న నగదు,ఆభరణాలను దొంగలించారు.ఆలయ పూజారులు శుక్రవారం సాయంత్రం పూజలు ముగించుకుని రోజు మాదిరిగానే తాళం వేశారు. గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి సమయంలో దుండగులు వేసిన తాళాన్ని పగులగొట్టి గర్భగుడి ముందు ఉన్న రెండు హుండీలను ఎత్తుకెళ్లారు. భక్తులు సమర్పించిన నగదు,కానుకలు చోరీకి గురయ్యాయి. ఈ తరహా ఘటనలే గతంలో కూడా చోటుచేసుకున్నాయి. ఏడుపాయలలో పనిచేసే నైట్ వాచ్మెన్లు మద్యం మత్తులో దిగి జోరుగా నిద్రలో మునిగిపోవడంతో, దొంగలు ఆలయంలో హుండీల చోరీలకు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ ఘటన స్థలానికి చేరుకొని విచారణ జరుగుతున్నారు. సీసీ కెమెరాలో రికార్డ్ అయిన ఇద్దరు వ్యక్తులు చోరీకి పాల్పడిన వారిని పట్టుకుంటానని,

విచారణ పూర్తయిన తర్వాత పూర్తి వివరాలు తెలియజేస్తానని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.



## మాజీ సర్పంచ్ శ్రీ. తక్కలే. బసవరాజ్ గడ్డి మందు పిచికారి

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి )ఆగస్టు : 9



సంగారెడ్డి (జిల్లా)-నాగల్గిద్ద మండలంలోని మావినెల్లి గ్రామంలో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా స్వచదనం - పచ్చదనం కొరకు గ్రామంలోని వీధుల్లో, రోడ్ల ప్రక్కన, కార్యాలయాలు, పాఠశాల%డ% ప్రజలు నివసించే ఇళ్ల చుట్టూ పక్కల గ్రామ పరిశుభ్రత గురించి గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ:తద్కలే. బస్వరాజ్ గారు గడ్డి మందు పిచికారీ చేయించడం జరిగింది. గడ్డి మందు సామాగ్రి కూలీల ఖర్చు మొత్తం, తన స్వంత డబ్బుతో ఖర్చుపెట్టి ఇందులో భాగంగా బస్వరాజ్ గారు మాట్లాడుతూ వర్షాకాలంలో రోగాల బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని , చుట్టూ పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని గ్రామ ప్రజలను ఉద్దేశించి తగు సూచనలు చేయడం జరిగింది.

## వాహనదారులకు పోలీసుల హెచ్చరిక

**-నంబర్ ప్లేట్, ట్రిపుల్ రైడింగ్, మొబైల్ రైడింగ్, చిన్నపిల్లలకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు తప్పవు.**


**-జిల్లా ఎస్పీ రావుల గిరిధర్.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



ద్విచక్ర వాహనాలు నడిపే వాహన చోదకులకు వనపర్తి పోలీసులు ట్రాఫిక్ రూల్స్ పై హెచ్చరికలు జారీ చేశారు. నంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడపడం ట్రిపుల్ రైడింగ్ చేయడం మొబైల్ మాటా ్లడుతూ వాహనం నడపడం చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వడం లైసెన్సు లేకుండా వాహనం నడపడం వం టివి చేస్తే పోలీసులు కఠిన చర్యలు తీసు కుంటారని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. ట్రా ఫిక్ రూల్స్ కు లోబడి వాహనాలు నడపాలని చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు.

## నాగుల పంచమి పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించిన పులిమామిడి మమత



నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ ) ఆగస్టు :10

సదాశివపేట పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో నెలకొల్పిన నాగదేవత విగ్రహ మూర్తులకు నాగుల పంచమి సందర్భంగా తమ వార్డు సభ్యులు మరియు కుటుంబ సభ్యులతో కలిసి పాలాభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పులిమామిడి మమత మాట్లాడుతూ నాగుల చవితి పండుగ జరుపుకోవడం వెనుక పలు కారణాలు ఉన్నాయని , పెళ్లై పిల్లలున్న ఆడవారు అయితే తమ పిల్లలు సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని నాగుల చవితి జరుపుకుంటారని, పెళ్లై పిల్లలు లేని ఆడవారు తమకు సంతానం ప్రసాదించమని వేడుకుంటూ నాగుల చవితి జరుపుకుంటారని, ఇక అసలు పెళ్లి కాని అమ్మాయిలు అయితే తమకు దోషాలన్నీ పోయి పెళ్ళి జరగాలని నాగుల చవితి జరుపుకుంటారని, నాగుల చవితి వెనుక దైవపరమైన కొన్ని నమ్మకాలు ఉన్నాయని, పుట్ట మన్నును తీసి చెవికి రాసుకుంటే చెవికి సంబంధించిన సమస్యలు, కంటికి సంబంధించిన సమస్యలు తొలగిపోతాయని పులిమామిడి మమత తెలియజేశారు. నాగుల చవితి రోజు కేవలం పుట్టను, నాగేంద్రుడిని మాత్రమే కాకుండా నాగేంద్రుడిని మెడలో ధరించే ఆ పరమేశ్వరుడిని కూడా పూజిస్తే ధన, ధాన్యాలకు లోటు ఉండదని, ఆ కుటుంబం సంతోషంగా ఉంటుందని వారు తెలియజేశారు. తదుపరి తమ సదాశివపేట ప్రజలందరికి నాగులచవితి శుభాకాంక్షలు తెలిజేశారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు ప్రజలు జయమ్మ, నాగ రాణి, లక్ష్మి, మనోజ్, రామన్న, అఖిల్, అనిత, పద్మ, మౌనిక, రాజ మణి , అంజమ్మ, బాగమ్మ, శశికళ పాల్గొన్నారు.

## రైతుల క్షేమం కొరకై అరుణ్ శెరికర్ సూచన / జాగ్రత్త

(ఫోకస్ న్యూస్ ప్రతినిధి )సిర్గాపూర్ అగస్ట్ :10



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ఉజ్లంపాడ్ గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు అరుణ్ రాజ్ శేరిక రైతులకు సలహాలు చెప్తూ రైతులు పంటలు పండించి దేశ, ప్రపంచ ప్రజలందరికీ అన్నం పెట్టే రైతన్నలు పెరుగుతున్న పంటలకు వివిధ రకాల మందులు పిచికారి చేస్తు పురుగుల మందులు జల్లుతూ పంటను కాపాడుకునే తరుణంలో వారు పంట మధ్యలో నడుస్తూ ఉంటారు. కొన్ని రకాల పంటలలో నడుస్తున్నప్పుడు మీ కాలుకి ఏదైన తగలి కాలు కోయటంతో పంటలకు వేసిన మందులు డైరెక్టా మీ కాలికి తగిన ప్లేసులో తగిలి శరీరంలో విషం ఎక్కి కొంత మంది చనిపోతున్నారు. కావున పిచికారి కాని చేతులతో వేసేటప్పుడు మీ శరీరానికి భద్రత కోసం జాగ్రత్త వహించాలని అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికల బరిలో తరుణ్

(ఫోకస్ న్యూస్ ప్రతినిధి )సిర్గాపూర్ అగస్ట్ :10 సంగారెడ్డి జిల్లా

సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు (సుల్తానాబాద్) గ్రామానికి చెందిన అధ్యక్షుడిగా పోటీలో తరుణ్ ముదిరాజ్ పోటి చేస్తున్నారు. ఆయన మాట్లాడుతూ...నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజలకు సేవ చేసే ఈ అవకాశం దక్కడం ఆనందంగా ఉందని అన్నారు. తరుణ్ ముదిరాజ్ కు ఓటు రూపంలో ఆశీర్వదించి గెలిపించి ఇంకా ఎక్కువగా సేవ చేసే అవకాశం ఇవ్వాలి అని కోరారు. ఈ ఎన్నికలకు 18-35 సంవత్సరాల వారు అర్హులు అని తెలిపారు.



# వివిధ రాష్ట్రాల ప్రముఖ కాంగ్రెస్ నాయకులను కోవూరి సత్యనారాయణ గౌడ్ భేటీ



నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్) ఆగస్టు :10

న్యూఢిల్లీ, జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రముఖ కాంగ్రెస్ పార్టీ నాయకులతో భేటీ అయిన బిసివై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ విజయవంతంగా పనులను ముగించుకొని తెలంగాణ రాష్ట్రానికి చేరుకున్నారు. విజయవంతంగా ముగించుకున్న పనులలో భాగస్వాములు అయినా అఖిల భారతీయ ఆదివాసి వికాస్ పరిషత్ ప్రెసిడెంట్ రామ్ చరణ్ గారు, ప్రముఖ సీనియర్ రాజకీయ నేత తెలంగాణ హైకోర్టు న్యాయవాది సంతోష్ కుమార్ గౌడ్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ ఎంపీ సాయ గౌడ్, మెదక్ టి.ఎం.ఆర్ పి.ఎస్ అధ్యక్షులు కొలుపుల రత్నయ్య మరియు వివిధ రాష్ట్రాల ప్రముఖ రాజకీయ నేతలు పాల్గొన్నారు.




## పాలిటెక్నిక్ ప్రవేశాలకు దారఖాస్తుల ఆహ్వానం

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి( జహీరాబాద్) ఆగస్టు 10

జహీరాబాద్ మండలంలోని రంజోలె గ్రామంలో ఏర్పటు చేసిన శ్రీ సంగమేశ్వర ప్రభుత్వ కలశాలలో మీగిలినా సీట్లకు ఆగస్టు 12న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించినట్లు కలశాల ప్రిన్సిపాల్ సువర్ణలత తాలిపారు. అభ్యర్థులు దారకస్తులుకు నకలు పత్రాలు జాతా చేసి ఆగస్టు 11 సాయంత్రం 4 వరకు కలశాలలో అందించాలని పెర్కోనారు.



## కాశి పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్న జంపన్న దంపతులు

### ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు.

### ఆలయ ప్రధాన అర్చకులు జంపన దంపతులకు తీర్థప్రసాదాలతో ఆశీర్వచనం.

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 10:

హిందువులకు అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రం కాశీ పుణ్యక్షేత్రాన్ని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంపన ప్రతాప్, జంపన విద్యావతి దంపతులు సందర్శించారు. శనివారం కాశిలోని త్రివేణి సంగమమైనా గంగా, వరుణ ఆసి, విశ్వేశ్వర లింగం, అన్నపూర్ణ దేవాలయం, కాలభైరవ, గణపతి, కేదారేశ్వర ఆలయాలతో పాటు గంగా హారతిని దర్శించుకున్నామని చెప్పారు. కాశి విశ్వనాథానికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు జంపన్న దంపతులకు తీర్థప్రసాదాలను అందించి, ఆ భగవంతుడి అనుగ్రహం ఉండాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... గంగా నదిలో స్నానం ఆచరిస్తే సర్వ పాపాలు తొలగిపోయి, పునర్జన్మ ఉంటుందని భక్తుల నమ్మకమని అన్నారు. ద్వాదశ జ్యోతర్లింగాలలో ఒకటైన విశ్వేశరలింగనీ దర్శించుకోవడం తమ జన్మధన్యమైందని తెలిపారు.

## రాజప్రసాదాన్ని కాపాడుకుంటాం





### -ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి పట్టణానికే తలమానికంగా ఉన్న రాజ ప్రసాదాన్ని (పాలిటెక్నిక్) కాపాడుకుంటామని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షానికి నీరు కళాశాల భవనంలోకి చేరి నీటిమడుగును తలపించేలా మారడంతో వివిధ దినపత్రికల్లో వచ్చిన కథనాలతో ఎమ్మెల్యే స్పందించి శనివారం కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలకులు అవగాహనా లోపంతో వేసిన సీసీ రోడ్డు వల్ల నీరు బయటికి వెళ్లక కళాశాలలోకి చేరిందని అన్నారు. అనంతరం అక్కడే నిల్చుని ఆర్ అండ్ బి అధికారులతో ఫోన్ లో మాట్లాడారు. రాజభవనంలోకి నీరు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని అవసరమైతే వనపర్తి వాస్తవ్యుడైన నీటిపారుదల శాఖ డ్యామ్ సేఫ్టీ అధికారి శ్రీనివాసరెడ్డి సహకారం తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. రాజప్రసాదానికి పూర్వకల వచ్చేలా తీర్చిదిద్దామని చెప్పారు. పట్టణ వాసులు, జిల్లా వాసులు, మేధావులు విజ్ఞులు పెద్దలు సైతం హిస్టారికల్ ప్లేస్ లను కాపాడుకునేందుకు తమ వంతుగా సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, ఎస్ ఎల్ ఎన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారుల ఇంటికే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు

### -ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



లబ్ధిదారుల ఇంటికే వెళ్లి ముఖ్యమంత్రి సహాయానికి చెక్కులను అందజేస్తున్నామని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. శనివారం వనపర్తి పట్టణంలో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలు ఒక్కరు కూడా ఇబ్బందులు పడాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి వంటి పథకాలకు నేరుగా దరఖాస్తు చేసుకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ,పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్ తదితరులు పాల్గొన్నారు.

## చింతల వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడిరాజు

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్) ఆగస్టు



: 10

శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని ఈరోజు సంగుపేట ఎక్స్ రోడ్ , శ్రీ లక్ష్మీ దేవి గార్డెన్స్ లో నిర్వహించిన చింతల సువర్ణ చంద్రయ్య పుత్రుడు మనోహర్, రాజేశ్వరి దంపతుల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన జంటను ఆశీర్వదించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గారెల తుల్జారాం, బొట్టు వెంకన్న, నక్కల శ్రీనివాస్, తిర్మల్, సుధాకర్ , నందు, మునిపల్లి రమేష్, పవన్ , తాలెల్మ రాము, జనార్ధన్ , పిట్టల రమేష్, లక్ష్మణ్, భువన్ , సోమశంకర్ పాల్గొన్నారు.

## మూవీ డైరెక్టర్ జానకిరామ్ కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

### -జానకిరామ్ తల్లికి 20 వేల ఆర్థిక సాయం.

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



గోపాల్ పేటకు చెందిన మూవీ డైరెక్టర్ దివంగత జానకిరామ్ కుటుంబాన్ని ఎమ్మెల్యే మేఘారెడ్డి శనివారం పరామర్శించారు. గోపాల్పేట, రేవల్లి మండలాల ఇన్చార్జి సత్యశీల రెడ్డి సూచన మేరకు ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. జానకిరామ్ ఆత్మహత్యకు గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జానకిరామ్ తల్లి అనంతమ్మకు 20వేల ఆర్థిక సాయం చేసి ఓదార్చారు. కార్యక్రమంలో శివన్న వెంకటయ్య మల్లేష్ ప్రవీణ్ కుమార్ తెలుగు బాలయ్య రవి వెంకటేష్ భాస్కర్ చిన్న శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.